# అపరాధం

మూరి వెంకటరావు

రాత్రి ఒంటిగంట దాటింది.

సినిమా హాళ్ళు రెండో ఆట విడిచిపెట్టేసి చాలా సేపయింది. రోడ్ల మీద జనసంచారం పూర్తిగా సద్దుమణిగింది. ఊరంతా నిర్మానుష్యంగా వుంది. ఉండుండి ఎక్కడో ఓ ఊరకుక్క నీరసంగా మొరుగుతోంది.

పక్కమీద అటూ ఇటూ దొర్లుతున్నాడు గోపాలం. కడుపునొప్పితో విలవిలలాడడిపోతున్నాడు. పొట్టలో శూలాలు గుచ్చుతున్న బాధ. గుక్కెడు నీళ్ళు తాగితే బావుంటుందేమో అనిపించింది. ''కావుడూ!'' అంటూ భార్యను కేకేశాడు. గాఢనిద్రలో ఉండడం వల్ల ఆ పిలుపు కామేశ్వరికి అందలేదు. మళ్ళీ మళ్లీ పిలిచి ఆమె నిద్రపాడు చేయడం ఇష్టం లేక తనే లేవబోయాడు. ఎంత ప్రయత్నించినా లేవలేకపోతున్నాడు. ఇంట్లో ఎవరూ అతడి ఉనికిని గుర్తించే స్థితిలో లేరు.

మొన్నటిదాకా భర్తనే అంటిపెట్టుకుని అతడి మంచం వద్దే డేకిరిన కామేశ్వరి ఈ మధ్య అతడికి కాస్త దూరంగా మసలుతోంది. పిలిస్తే తప్ప దగ్గరకు పోవడంలేదు. గోపాలం పళ్ళు బిగబెట్టి బాధనంతటిని భరిస్తున్నాడు. కోడి కూసింది. కాస్సేపటికి నొప్పి తగ్గుతున్నట్లనిపించింది. ఒళ్ళు తేలిపోతున్నట్లయింది. ఒక్కసారిగా నిద్రముంచుకొచ్చింది. నెమ్మదిగా రెప్పలు వాల్చాడు.

• • •


కామేశ్వరిని ఏరికోరి చేసుకున్నాడు గోపాలం. వాళ్లది అన్యోన్య దాంపత్యం, ఒకరంటే మరొకరికి ఎనలేని ప్రేమ. పల్లవి, ప్రసాద్‌లు వాళ్ల అనురాగానికి ప్రతిరూపాలు. తను రాత్రింబవళ్ళూ శ్రమించేది వాళ్ల సౌఖ్యం కోసమే. ఉదయం లేస్తూనే ట్యూషన్లు చెబుతాడు. మధ్యాహ్నం వేళ రిటైల్‌షాపులకు సరకులు సప్లయ్ చేస్తాడు. సాయంత్రాలు జ్యూయలరీ దుకాణాలలో అకౌంట్లు రాస్తాడు. ఏ రాత్రికో గాని గూటికి చేరడు.

ఎంత ఆలస్యమైనా మగడి కోసం ఎదురు చూస్తూ కూర్చుంటుందే తప్ప ఎంగిలిపడదు కామేశ్వరి. పిల్లలూ అంతే. నాన్న వచ్చేదాకా భోంచేయమంటారు. ఆకలివేస్తున్నా కంచాల జోలికిపోరు. ఇంటి యజమాని పట్ల ఆ కుటుంబ సభ్యులకున్న ప్రేమ అంతా ఇంతా కాదు. గోపాలం తను ఆర్జించిన ప్రతి పైసా కుటుంబం కోసమే వెచ్చిస్తాడు. ఒక్క కారాకిల్లీ తప్ప అతడికి చెప్పుకోదగ్గ వ్యసనాలేంలేవు. భార్య బ్రతిమాలుతున్నా బిడ్డలు వద్దంటున్నా ఆ అలవాటుని మాత్రం విడిచిపెట్టలేకపోతున్నాడు.

రాత్రి పదిగంటల వరకూ పనిచేసి అలసిపోయి ఇంటికొచ్చాడు గోపాలం. వస్తూనే నీరసంగా మంచం మీద వాలిపోయాడు. పిల్లలు అప్పటివరకూ తండ్రి కోసం ఎదురుచూసి అన్నం తినకుండానే నిద్రలోకి జారుకున్నారు.

''సంపాదనకోసం ఇలా పగలనకా రేయనకా కష్టపడుతూ ఉంటే మీ ఆరోగ్యం ఏం కాను? మిమ్మల్నే నమ్ముకున్న మా గతేమిటి? నా మాట విని రేపటి నుంచి పెందలాడే ఇంటికి వచ్చేయండి. ఉన్నదాంతోనే సరిపుచ్చుకుందాం'' పెనిమిటి చేతులు పట్టుకుని దీనంగా వేడుకుంది కామేశ్వరి. భర్త ఏమైపోతాడోనన్న బెదురు ఆమె గొంతులో ద్యోతకమవుతోంది.

''ఏం చేయను కావుడూ. నెలనెలా అంతో ఇంతో వస్తుందనుకోడానికి నాది గవర్నమెంటు ఉద్యోగం కాదు. రోజూ ఎన్ని పనులు చేస్తున్నా దినం గడవడం కష్టంగా ఉంది. ఇహ విశ్రాంతి పేరుతో ఇంట్లో





## ఏడు!

ఓ పిచ్చివాడు పాడుబడిన బావి ముందు నిలబడి అరుస్తున్నాడు ''ఆరు... ఆరు'' అంటూ.

దారినపోయే మరో వ్యక్తి కుతూహలంగా ఆ పిచ్చివాడిని అడిగాడు ''ఏమిటీ విషయం?'' అని.

''ఇలా దగ్గరకురా చెప్తాను'' అన్నాడు పిచ్చివాడు.

కుతూహలం అణచుకోలేక పిచ్చివాడి దగ్గరకు నడిచాడా వ్యక్తి. అంతే! ఆ వ్యక్తిని బావిలోకి తోసి ''ఏడు... ఏడు'' అంటూ అరవసాగాడు పిచ్చివాడు.

## కట్నం

గుడి దగ్గర కూర్చుని ఇద్దరు బిచ్చగాళ్ళు మాట్లాడుకుంటున్నారు.

''రోజూ స్టేషన్ దగ్గర అడుక్కునేవాడివి. ఇవాళ ఇక్కడ చేరావేంటి?'' అడిగాడో బిచ్చగాడు.

''ఆ చోటుని మా అల్లుడికి కట్నంగా ఇచ్చివేసాను. అందుకే ఇవ్వాళ్టినుంచి ఇక్కడే నా మకాం!'' చెప్పాడు.

-ఎ.ఎల్.సువర్చల (హైదరాబాద్)

## ఎందుకు?

''ఒరేయ్ రాము! రాజు పుస్తకాన్ని ఎందుకు చింపేశావురా?'' అడిగాడు టీచర్.

''అలా రాజుగాడు నన్ను రవి పుస్తకం ఎందుకు చించేసావు అని అడిగినందుకే వాడి పుస్తకాన్ని చింపాను సార్'' చెప్పాడు రాము.

-బొజ్జ ధనుంజయ్ (ఆరపేట)


## నమ్మకం

''అయ్యా! నామీద మీకు నమ్మకం లేనందుకు నేను ఉద్యోగం మానేస్తున్నా'' అన్నాడు నౌకరు.

''అదేంట్రా! నిన్ను నమ్మి ఇంటి తాళాలన్నీ నీకే ఇచ్చానుకదా!'' చెప్పాడు యజమాని.

''నిజమేనండీ! కానీ వాటిల్లో ఏ ఒక్కటీ ఇనప్పెట్టె తెరిచేందుకు ఉపయోగపడలేదు.''

-టి.వి.ఎల్.ఎన్.మూర్తి (హైదరాబాద్)




కూర్చుంటే రోజులెలా వెళతాయి? పిల్లవాడి నెలా చదివిస్తాం? పిల్ల పెళ్ళి మాటేమిటి?... అయినా నేను ఇప్పుడప్పుడే ఏమీ అయిపోను. నీకా బెంగ మాత్రం వద్దు'' అంటూ అర్ధాంగిని లాలనగా దగ్గరకు తీసుకున్నాడు గోపాలం.

''వద్దండి. ఆ ముక్క మాత్రం అనొద్దు. మాటమాత్రంగానైనా నేను భరించలేను. కడవరకూ మీ చేతులు మీదుగానే నా బతుకు కడతేరిపోవాలని ఆ భగవంతుణ్ని వేడుకుంటున్నాను. మీరు లేకుండా నేను ఒక్క క్షణం బతకలేను. నన్ను అన్యాయం చేయకండి'' భర్త గుండెల మీద వాలిపోతూ కన్నీరు కార్చింది కామేశ్వరి.

ఇల్లాలి మాటలకు చలించిపోయాడు గోపాలం. ఆమె మనసు బాధపెట్టినందుకు లోలోన నొచ్చుకుంటూ ''పద బాగా పొద్దుపోయింది. పిల్లల్ని లేపు. పాపం ఆకలితో పడుకున్నట్లున్నారు. అందరం కలిసి అన్నం తిందాం'' అన్నాడు అనునయంగా.

గోపాలం స్నానం చేసి బయటకు బయల్దేరుతుండగా

''మీ కోసం నేనేం తెచ్చానో చెప్పండి'' ఊరిస్తున్నట్లుగా అన్నాడు ప్రసాద్.

కొడుకు వంక ఆత్రంగా చూసాడు గోపాలం.

వెంటనే జేబులోంచి రిస్టు వాచీ తీసి తండ్రి చేతికి తొడిగాడు ప్రసాద్.

''ఇప్పుడు ఇదెందుకురా?'' అన్నాడు గోపాలం.

''ఇవాళ మీరు పుట్టారు''

''ఆ సంగతి నీకెలా తెలుసు?''

''అమ్మ చెప్పింది''

''అది సరే, వాచీ కొనడానికి నీకంత డబ్బెక్కడిది?''

''స్కూల్లో నేను దాచుకున్న డబ్బుతో కొన్నాను. టెన్త్ చదువుతున్న విద్యార్థులందరికీ పొదుపు చేసిన సొమ్మును నిన్ననే వాపసు చేశారు''

బిడ్డ మాటలకు గోపాలం కళ్ళు చెమ్మగిల్లాయి. తండ్రి పట్ల ఆ పసివాడు కనబరుస్తున్న ప్రేమాభిమానాలకు ముగ్ధుడయ్యాడు. తటాలున కొడుకుని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా వాడి తలనిమిరాడు.

''అన్నయ్య మాటసరే, నేనేం తెచ్చానని అడగరేం?'' అంది పల్లవి. ఆ పిల్ల చేతిలో కారుబొమ్మ చూసి నివ్వెరపోయాడు గోపాలం.

''పెద్దయ్యాక నేను ఉద్యోగం చేసి మీకు పెద్ద కారే కొని పెడతాను. అందాకా దీనిని మీ దగ్గర ఉంచుకోండి'' ఆరిందలా అంది పదేళ్ళైనా నిండని పల్లవి.

కూతురి మాటలకు మురిసిపోతూ ఆ పిల్లని ఎత్తుకుని ముద్దులతో ముంచెత్తాడు.

''ఇంతకీ నువ్వేం తెచ్చావో చెప్పావు కాదు'' అన్నాడు పల్లవిని కిందకు దింపుతూ భార్య వంక చూసి.

''త్వరగా ఇంటికి రండి. మీ కోసం గిన్నెడు సేమ్యా పాయసం ఉండి ఉంచుతాను'' అన్నది కామేశ్వరి తడుముకోకుండా.

''గిన్నెడు అంటున్నావ్. కొంపతీసి నీకు నేనెలా కనిపిస్తున్నానేమిటి?'' అన్నాడు గోపాలం బకాసురిడిలా ఫోజిస్తూ. ఆ మాటకు ఫక్కున నవ్వారంతా.

మరునాడు ప్రొద్దున గోపాలం పక్కమించిలేస్తూ కళ్ళు తిరిగినట్టవడంతో కిందపడిపోయాడు.

గభాలున భర్త రెక్కపుచ్చుకుని పైకి లేవనెత్తింది కామేశ్వరి. పరుగున వచ్చాడు ప్రసాద్.

అంతా కలిసి నెమ్మదిగా అతడిని మంచం మీద పడుకోబెట్టి డాక్టర్ని పిలుచుకువచ్చారు.

''మనిషి చాలా బలహీనంగా ఉన్నాడు. పరీక్షలు చేస్తే తప్ప జబ్బేమిటో చెప్పలేం. వీలు చూసుకుని హాస్పిటల్‌కి తీసుకురండి. అంతవరకూ ఈ మందులు వాడండి'' ప్రిస్క్రిప్షన్ రాసిచ్చాడు డాక్టర్ రఘురాం.

మందులు వాడుతున్నా గుణం కనిపించడంలేదు గోపాలానికి.

''డాక్టర్ చెప్పినట్లు ఓ మారు హాస్పిటల్‌కి వెళ్లకూడదా?'' అర్థింపుగా అన్నది కామేశ్వరి.

''వాళ్ల మాటలకేంటి? వాళ్లలాగే చెబుతారు. టెస్టులంటూ వేలకువేలు గుంజుతారు. చివరికి జబ్బేమీ లేదంటారు. నా కిప్పుడేవైంది? ఉక్కు ముక్కలా ఉన్నాను. అనవసరంగా కంగారుపడకు''అంటూ భార్యకి ధైర్యం నూరిపోశాడు గోపాలం. మరి మాట్లాడలేదు కామేశ్వరి.

రోజులు గడుస్తున్నాయి.

ఒంట్లో కాస్త బాగుందనిపించినప్పుడు పనిలో కెళుతున్నాడు గోపాలం. లేనినాడు ఇంటివద్దే ఉండిపోతున్నాడు. చూస్తుండగానే మరో సంవత్సరం కాలగర్భంలో కలిసిపోయింది. భార్య బలవంతంమీద ఓ రోజు హాస్పిటల్‌కి వెళ్లక తప్పింది కాదు గోపాలానికి. పరీక్షలు చేసారు. రిపోర్టులొచ్చాయి.

''మీకు అలవాట్లేమైనా వున్నాయా?'' అడిగాడు డాక్టర్ రఘురాం స్కానింగ్ రిపోర్టు స్టడీ చేస్తూ.

''అంటే'' అన్నాడు గోపాలం.

''తాగుడు, పొగలాంటివేవైనా...''

''అబ్బే అటువంటి అలవాట్లు ఏమీ లేవండి. కాకపోతే కారాకిల్లీ వేసుకుంటూ ఉంటాను''

''అదే మీ కొంప ముంచింది''

''ఇంతకీ నాకేమైంది?''

''లంగ్ కేన్సర్''

తృళ్లిపడ్డాడు గోపాలం.

''మొదట్లో అశ్రద్ధ చేయడం వల్ల జబ్బు ముదిరి పోయింది. ఈ మందులు తాత్కాలిక ఉపశమనాన్ని కలిగిస్తాయే తప్ప రోగాన్ని పూర్తిగా నివారించలేవు'' అంటూ ప్రిస్క్రిప్షన్ రాసి చేతిలో పెట్టాడు డాక్టర్ రఘురాం.

అతడి మాటల్ని బట్టి తనింక ఎంతోకాలం బతక డని తెలిసిపోయింది గోపాలానికి. భర్త ఏం చెబుతా డోనని ఆదుర్దాగా ఎదురుచూస్తూ గుమ్మంలో నిలబ డింది కామేశ్వరి. వాస్తవాన్ని వెల్లడించి భార్య బిడ్డ లకు మనస్తాపాన్ని కలిగించడం ఇష్టం లేక డాక్టర్లు తనకు జబ్బేమీ లేదన్నారని చెప్పాడు. వాళ్లకు నమ్మకం కలిగించడం కోసం లేని ఉత్సాహాన్ని తెచ్చి పెట్టుకున్నాడు.

. రోజులు గడుస్తున్న కొద్దీ గోపాలానికి గుండెల్లో మంట, కడుపులో నొప్పి ఎక్కువైపోయాయి. అకార ణంగా ఆలుబిడ్డల మీద విరుచుకుపడసాగాడు. కామేశ్వరికి ఇప్పుడు భర్త ఎదురుపడేందుకే భయంగా ఉంది. తండ్రి ఎక్కడ కసురుకుంటాడో నని పిల్లలు కూడా దూరంగా ఉంటున్నారు.

గోపాలం ఎంతకీ పక్కమీంచి లేవలేకపోయేసరికి

''నాన్నకి కాఫీ ఇవ్వనా?'' అని అడిగింది పల్లవి తల్లి వద్ద కొచ్చి.

''ఇవాళ నాన్నగారికి టాబ్లెట్స్ కూడా వేయ లేదు'' మందు వేయాలన్న విషయం గుర్తుచేశాడు ప్రసాద్.

''ఆ పనేదో నువ్వే చెయ్యి. నేను వెళ్లి లేపితే నామీద మండిపడతారు'' భయపడుతున్నట్లుంది కామేశ్వరి.

తండ్రి మంచం దగ్గరకెళ్లి ''నాన్నా'' అని పిలి చాడు ప్రసాద్.

పలకలేదు గోపాలం. ఒంటిమీద చెయ్యి వేశాడు. శరీరం చల్లగా తగిలింది. అనుమానం వచ్చి ముక్కు వద్ద వేలుంచాడు. శ్వాస ఎప్పుడో ఆగిపోయింది.

అంతవరకూ తండ్రి నిద్రపోతున్నాడనుకున్న ప్రసాద్ అతడిలో చలనం లేకపోయేసరికి ''నాన్నా!'' అంటూ గట్టిగా కేకపెట్టాడు.

కొడుకు ఆర్తనాదానికి అదిరిపడుతూ ఒక్క ఉదు టున భర్త వద్దకొచ్చి పడింది కామేశ్వరి. ఉలుకుప లుకు లేకుండా పడివున్న పెనిమిటిని చూసి లబోది బోమంది.

అంతా చేరారు. అంత్యక్రియలు జరిపించారు.

''ఇహ నువ్వెలా బ్రతుకుతావో మాకనవసరం'' అన్నట్లు కామేశ్వరిని విడిచిపెట్టి వెళ్లిపోయారు బంధుజనం.

భర్త పోవడంతో కామేశ్వరి బ్రతుకు ప్రశ్నార్థక మైంది. భవిష్యత్తు అంధకారంగా గోచరించడంతో నిస్సహాయంగా చతికిలబడిపోయింది. అనూ హ్యంగా ఇన్సూరెన్స్ సొమ్ము లభించడంతో ఊపిరి పీల్చుకుంది. ముందాలోచనతో గోపాలం లక్షరూపా యల పాలసీ తీసుకోవడం వల్ల ఆ కుటుంబం బతి కిపోయింది. లేకుంటే ఎన్ని అవస్థలు పడాల్సి వచ్చేదో!

ఇలా ఉండగా ఓ రోజు ఒక అపరిచిత వ్యక్తి ఇంటి కొచ్చాడు. ఎంతో అవసరం ఉందంటూ ప్రాధేయప డితే గోపాలానికి ఐదువేలు అప్పు ఇచ్చానన్నాడు.

''రాసుకున్న ఋణపత్రం ఏదైనా ఉందా?'' అని అడిగింది కామేశ్వరి. పెనిమిటి చేసిన అప్పు తీర్చి అతడిని ఋణ విముక్తుణ్ని చేయాలన్న ఉద్దేశంతో.

''అటువంటివేవీ రాసుకోలేదు. కేవలం నమ్మకం తోనే డబ్బిచ్చాను'' అన్నాడతను.

ఏం చేయాలో తోచలేదు కామేశ్వరికి.

''నాన్న తన డైరీలో ఏమైనా రాసుకున్నాడేమో చూస్తే సరి'' అన్నాడు ప్రసాద్.


అవును. తన భర్తకు ప్రతి చిన్న విషయాన్ని డైరీలో రాసుకోవడం అలవాటు. అందుచేత నిజంగా అతడి దగ్గర డబ్బు తీసుకుంటే ఆ సంగతి ఖచ్చితంగా అందులో ఉండే ఉంటుందనుకుని పుస్తకాల షెల్ఫు గాలించి డైరీ బయటకు తీసి పేజీలు తిప్పింది.

''డాక్టర్ నాకు క్యాన్సర్ అన్నాడు. మందులతతో నయమయ్యే జబ్బు కాదది. ఈ విషయం కామేశ్వ రికి తెలిస్తే గుండె పగిలి ఛస్తుంది. పిల్లలు అనాథలై పోతారు. వాస్తవాన్ని బయటపెట్టినా మానినా నాకు బతికే అవకాశం లేదు. నేనే సర్వస్వం అని నమ్ము కున్న కావుడు నేను లేనని తెలిస్తే మరి బతకదు. ఆమెది పిచ్చిప్రేమ. ఇందుకు ఒక్కటే మార్గం. నేను చనిపోయే లోపలై ఆమెకు నా మీద ద్వేషం కలగాలి. నేనంటే అసహ్యం పుట్టాలి. అలా చేస్తే నేను చచ్చినా ఆమె బతుకుతుంది. నా కుటుంబం క్షేమంగా ఉంటుంది.''


గోపాలం రాసుకున్న మనోవ్యథను చదివి అవాక్కైపో యింది కామేశ్వరి.

''ఎంత పని చేసారండీ! కాలం కబళించబోతోం దని తెలిసి కూడా ఆ సత్యాన్ని మీలో మీరే దిగమ్రిం గుకుంటూ మేం ఏమైపోతామోనని కడదాకా మా సుఖం కోసమే తపించారు. అవసానదశలో మీకు సేవ చేసుకునే అవకాశం కూడా మాకివ్వకుండా మమ్మల్ని ఎందుకండి దూరం చేసుకున్నారు? మేం ఏ అపరాధం చేశాం? మాకెందుకింత పెద్ద శిక్షవే సారు? దేవుడు మనిషికి కష్టాలతోపాటు వాటిని భరిం చేశక్తిని కూడా ఇచ్చాడన్న సంగతి మీకు తెలీదా? మా మీద మీకెందుకింత వెర్రి ప్రేమ? అందుకు ప్రతిగా మేం మీకు చేసిందే మిటి?'' అంటూ ఆక్రోశించిందామె మనసు.

★




## పార్లమెంటులోనే జైలు!



బ్రిటీష్ పార్లమెంటు 'బెల్ఫ్రే' భవనం మొదటి అంతస్తులో వుండే జైలు గత వంద సంవత్సరాలుగా తాళం వేసే వుంది. పార్లమెంటు నిబంధనలకు వ్యతి రేకంగా నేరాలు చేసిన పార్లమెంటు సభ్యులకు పార్ల మెంటే న్యాయవిచారణ జరిపి, కఠిన శిక్ష విధించి వారిని ఈ జైలులో నిర్బంధిస్తుంది. నార్త్ హాంప్టన్‌కు కొత్తగా ఎన్నుకోబడిన 'బ్రాడ్‌లాఫ్' ప్రమాణాన్ని స్వీకరించడానికి నిరాకరించినందుకు ఆఖరుసారిగా 1880 సంవత్సరంలో ఇక్కడ నిర్బంధించారు. ఇంటికంటే గుడి పదిలం అన్నట్లు అన్ని సౌకర్యాలు గల ఈ జైలులో ఇతడు ఒక రోజు మాత్రమే వున్నాడు!

## అతిపెద్ద రెస్టారెంట్

ఆగ్నేయాసియాకు చెందిన థాయ్‌లాండ్‌లో బ్యాంకాక్ లోని 'టుంపసక్' రెస్టారెంట్ ప్రపంచం లోనే గొప్ప రెస్టారెంట్‌గా ప్రసిద్ధి చెందింది. ఇది నాలుగు హెక్టార్ల విస్తీర్ణంలో నిర్మించిన 65 సమీప గృహాలతో వుంటుంది. మూడువేల ఖాతాదార్లకు సేవలందించేందుకు వెయ్యిమంది వెయిటర్లు ఎప్పుడూ సిద్ధంగా వుంటారు.

## నటరాజ విగ్రహం

తమిళనాడులోని దక్షిణ ఆర్కాట్ జిల్లాలో ఉన్న నైవేలీలో నటరాజ దేవాలయంలోని నటరాజస్వామి కంచు విగ్రహం ఇండియాలోనే అతి పెద్ద విగ్రహం. 2420 కిలోగ్రాముల బరువుగల ఈ విగ్రహం, పది అడుగుల ఒక అంగుళం పొడవు, ఎనిమిది అడుగుల మూడు అంగుళాల వెడల్పుకలిగి వుంటుంది. పూర్తి పోతతో ఎక్కడా అతుకులు లేకుండా 1986 సెప్టెంబర్‌లో దీన్ని తయారుచేశారు.

- జి.ఎస్.